ఖుర్ఆన్, మన ప్రవక్త, వారి అనుచరులు మరియు మన మహాత్ముల విజ్ఞాన వాహకం

మాస పత్రిక

పైగామ్ ఎ హిదాయత్

(దైవ సందేశం)

VOLUME 1 ISSUE 5 MAY 2013

సంపాదకులు

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్

పర్యవేక్షకులు

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్

నాజిమ్, ఇదారా అప్రఫుల్ ఉలూమ్

చందా వివరాలు

సంచిక వెల - రూ 20/- సంవత్సర చందా - రూ 200/-

నేను, ముహమ్మద్ అబ్దుల్ ఖవీ, ప్రింట్ లైన్ ప్రింటర్స్ నుండి ఈ పత్రికను ముద్రించి ఇదారా అప్రఫుల్ ఉలూమ్ ట్రస్ట్, హైదరాబాదు తరుపున ప్రవేశ పెడుతున్నాను.
Published at:17-1-391/M/13, Khaja Bagh Colony, Saidabad, Hyderabad - 59. Phone: 040-24070681 Fax: 040-24071131: 7702234385

www.idara.info E-mail: siraatm@yahoo.com

విషయ సూచిక

1.	ముందు మాట	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ	3
2.	అల్లాహ్ యొక్క ప్రవచనాలు	ముఫ్తీ తకీ ఉస్మానీ సాహబ్	7
3.	ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి సున్నత్		6, 11
4.	శుభ మాసం	ముహమ్మద్ మంజూర్ నోమానీ రెహ్	12
5.	హదీసు ఆణిముత్యాలు	ముహమ్మద్ మంజూర్ నోమానీ రెహ్	14
6.	షబె బరాత్	ముఫ్తీ తకీ ఉస్మానీ సాహబ్	17
7.	పవిత్రమవ్వు – రమజాను కోసం		19
8.	ఒక పుణ్య కార్యం	సంపాదకులు	19
9.	జికిరె హబీబ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ	20
10.	అకాయిదె ఇస్లాం (తెలుగులో)		23
11.	అకాయిదె ఇస్లాం (ఉర్దూలో)		25
12.	దర్సె ఖుర్ఆన్	ముఫ్తీ తకీ ఉస్మానీ సాహబ్	28
13.	బిరాదరానె ఇస్లాం	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ	33
14.	రమజాను ప్రత్యేకతలు–పుణ్యాలు–సంబంధిత మసాయిలు		35
15.	దీన్ కీ హిదాయత్		48

ఉత్తర ప్రత్యుత్తరాల కొరకు చిరునామా

ముహమ్మద్ ఉమర్ ఫారూఖీ, 17-1-391/2k/11, ఖాజా బాగ్ కాలనీ, సయీదాబాదు,

హైదరాబాదు – 500059. ఫోను నం. 7702234385

ముందు మాట

అస్రీ తాలీమ్ గాహోూ మెఁ అఖ్లాకీ వ రూహానీ తాలీఖీ కీ జరూరత్

అస్రె హాజిర్ మెఁ తాలీమ్ కె హుసూల్ కీ తరఫ్ లోగోఁ కా రుజ్హాన్ బడ్తా జా రహా హై. ఇసీ లియె కాలేజోఁ ఔర్ యూనివర్సిటియోఁ మెఁ తలబా వ తాలిబాత్ కీ బడీ తాదాద్ నజర్ ఆ రహీ హై. యె ఏక్ బెహెతెరీన్ బాత్ హై కె తేజీ కె సాథ్ తాలీమ్ ఆమ్ హెూతీ జారహీ హై. ఔర్ బిలా తఫ్రీక్ అమీర్ వ గరీబ్, ఖాస్ వ ఆమ్ సబ్ ఇస్ మెఁ దిల్చెస్పీ లే రహేఁ హైఁ. జబ్ కె గుజిష్తా అద్వార్ మెఁ తాలీమ్ హాసిల్ కర్నె వాలె గినె చునె లోగ్ హెూతే థె ఔర్ వొ భీ మఖ్సూస్ ఖాందానోఁ కె. లేకిన్ అబ్ ఐసా నహీఁ హై. తాలీమ్ కీ మౌజూదా సూరతె హాల్ కొ దేఖ్ కర్ ఉమ్మీద్ కీ జా సక్తీ హై కె ముస్తక్బిల్ మెఁ తాలీమ్ కా రివాజ్ ఔర్ జ్యాదా బడేగా. ఔర్ నయీ నసలేఁ మజీద్ తాలీమ్ కీ తరఫ్ ముతవజ్జెహ్ హెూఁగె. తాలీమ్ కె మైదాన్ మెఁ యె బడ్తీ తరక్కీ యకీనన్ ఖుష్ ఆయిందా హై. లేకిన్ హైరాన్ కున్ అమర్ యె హై కె తాలీమ్ కె జిస్ కదర్ ఫవాయిద్ సామ్నె ఆనె చాహియె థె వొ నహీఁ ఆ రహేఁ హైఁ. మాద్దీ షోబె మెఁ తొ యకీనన్ తరక్కీ హెూ రహీ హై. లేకిన్ రూహానీ ఏతెబార్ సె మౌజూదా దౌర్ కా ఇంసాన్ ఇన్హితాత్ పజీర్ హై. సిర్ఫ్ వొ లోగ్ హీ అఖ్లాకీ వ రూహానీ లిహాజ్ సె కంజోర్ నహీఁ జొ నాఖాందా హై. బల్కె వొ లోగ్ జొ తాలీమీ యాఫ్తా హై ఉన్ మెఁ భీ అక్సరియత్ ఐసె లోగోఁ కీ హై జిన్ కీ అఖ్లాకీ వ రూహానీ హాలత్ నా గుఫ్తా బ హై.

సవాల్ యె హై కె ఆఖిర్ హుసూలె తాలీమ్ కె బాద్ యా ఆలా డిగ్రియోఁ కె హాసిల్ కర్నె కె బాద్ భీ ఉన్ కీ జిందగీ మెఁ ఇన్కిలాబ్ బర్పా క్యోఁ నహీఁ హెూతా? క్యోఁ ఉన్ కె ఇంసానీ వ అఖ్లాకీ ఔసాఫ్ మెఁ నిఖార్ పైదా నహీఁ హెూతా? దర్ అసల్ ఇస్ కి సబ్ సె బునియాదీ వజహ్ యె హై కె వొ తాలీమ్ తొ హాసిల్ కర్తె హైఁ, లేకిన్ తాలీమ్ కా వొ మక్సద్ ఉన్హోఁ నె ముతయ్యన్ కియా ఉస్నె తాలీమ్ కొ గైర్ ముఫీద్ బనా దియా హై. ఆజ్ జ్యాదా తర్ లోగ్ తాలీమ్ ఇస్లియె హాసిల్ కర్తె హైఁ కె ఉన్కీ మాషీ హాలత్ బెహెతర్ హెూ జాయె, జిన్ మెఁ ఇంసానీ వ అఖ్లాకీ మామిలాత్ పర్ ముష్తమిల్ అస్బాక్ నహీఁ పఢాయె జాతె, బల్కె దౌలత్

కమానె, సైర్ వ తఫ్రీ కర్నె ఔర్ జిందగీ కొ తాయ్యిషాత్ కె సాథ్ గుజార్నె కీ తరీకె బతాయె జాతే. జిస్ కె సబబ్ తలబా కా జెహెన్ షురూ సె హీ మాద్దీ ఖాహిషాత్ కీ తక్మీల్ కీ తరఫ్ మాయిల్ హొూా జాతా హై. ఫారిగ్ హొూనె కె బాద్ ఉన్కా సబ్ సె పెహెలా మక్సద్ ఊంచీ ఇమారతేం యా ఖుషాదా కోఠియాం బనానె కా హొూతా హై. యె సీ గాడియోం మెం చెల్నె ఔర్ షాందార్ మాకూలాత్ వ మష్రూబాత్ కె ఇస్తెమాల్ కా ఖాబ్ భీ ఉన్ కేలియె ఎహెమ్ హొూతా హై. యహీ చీజ్ ఆగె చెల్కర్ ఇన్హెం వాదా ఖిలాఫీ, ఎహెద్ షికినీ ఔర్ కజబ్ గోయీ కీ తరఫ్ రాగిబ్ కర్ దేతీ హై.

జబ్ సె తాలీమ్ కొ బరాయె తిజారత్ బనాయా గయా హై ఉస్ వక్త్ సె తాలీమ్ మెహెంగీ హొూ గయీ హై. ఔర్ తిజారతీ జెహెన్ రఖ్నె వాలోం నె తాలీమీ ఇదారోం మెం కదరె ఇన్వెస్ట్మెంట్ కర్కె కసీర్ రకమ్ కమానె కీ ఖాహిష్ బేదార్ హుఈ హై. ఆమ్ తౌర్ సె దేఖా జాతా హై కె ప్రైవేట్ స్కూలోం మెం మహీనా ఫీజ్ కాఫీ జ్యాదా హొూతీ హై. మీడియమ్ దర్జె కె స్కూలోం మెం మహీనా ఫీజ్ హజారోం మెం హై. ఎడ్మిఏన్ కె నామ్ పర్ ఎగ్జామ్ కె నామ్ పర్ డెవలెప్మెంట్ చార్జస్ కె నామ్ పర్, సెక్యూరిటీ కె నామ్ పర్, సాలానా చార్జెస్ కె నామ్ పర్ జొ కసీర్ రకమ్ వాలిదైన్ సె లీ జాతీ హై వొ అలాహిదా హై. యూనిఫారమ్, కితాబోం ఔర్ కాపియోం ఔర్ స్టేష్నరీ కె నామ్ పర్ భీ వాలిదైన్ కొ అచ్ఛె ఖాసె రూపయె ఖర్చ్ కర్నె హొూతే హైం. మజ్మూయీ తౌర్ సె ముతవస్సిత్ మేయార్ కె స్కూలోం మెం ఫీ బచ్చె పర్ సాలానా చాలీస్ సె పచాస్ హజార్ రూపయె ఖర్చ్ హొూ జాతేం హైం. అగర్ ఉన్ సె భీ బెహెతర్ స్కూలోం వ ఇదారోం మెం తాలీమ్ హాసిల్ కీ జాతీ హై తొ అఖ్రజాత్ మజీద్ బఢ్ జాతేం హైం. ఇస్ కె బర్ అక్స్ ఐసె స్కూలోం మెం తాలీమ్ హాసిల్ కర్నా జహాం ఫీ తాలిబె ఇల్మ్ దో సొ చార్ సొ రూపియె మాహీనా ఖర్చ్ హొూతేం హైం వహాం బచ్చోం కె కెరియర్ కె ఖరాబ్ హొూనె కా అందేషా రెహెతా హై. తిజారత్ పర్ మబ్ని తాలీమీ నిజామ్ సె కయీ నుఖ్సానాత్ సామ్నె ఆయేం హైం. ఏక్ తొ యె కె తాలీమ్ మెహెంగీ హొూ గయీ. దూసరె మేయారీ తాలీమ్ హాసిల్ కర్నె ముతవస్సిత్ ఆందనీ వాలె లోగ్ కె బస్ సె బాహర్ కీ బాత్ హై. తీసరె యె కె ఆలా స్కూలోం వ కాలేజోం మెం హుసూలె తాలీమ్ కె బాద్ మాద్దీ లిహాజ్ సె తొ బచ్చోం కె ముస్తక్బిల్ కె బెహెతెర్ హొూనె కె ఇంకానాత్ రోషన్ హొూ జాతె హైం

మగర్ రూహానీ, అఖ్లాకీ ఔర్ ఇంసానీ ఏతెబార్ సె ఉన్కె జవాల్ పజీర్ హెూా జానె కె ఖద్షాత్ లాహిక్ హెూా జాతేఁ హైఁ. ఉన్కె ఇస్ తరహ్ కె స్కూలోఁ మెఁ జహాఁ తాలీమ్ పర్ బడీ రకమ్ ఖర్చ్ హెూాతీ హై వహాఁ కా మాహెూాల్ ఆమ్ తౌర్ సె బెహెూతర్ నహీఁ హెూాతా. మఖ్లూత్ తాలీమ్ దీ జాతీ హై. ఐసీ ఆక్టివిటీస్ జారీ రఖీ జాతీ హైఁ జొ తలబా కొ ఐసె కామోఁ పర్ ఆమాదా కర్తీ హై జొ తాలీమీ యాఫ్తా షక్స్ కేలియె ముఫీద్ నహీఁ హెూాతీ. ఇస్ కె ఇలావా ఐసె స్కూలోఁ మెఁ బద్ కిస్మతీ అఖ్లాకీ వ దీనీ మజామీన్ యా తొ సిరె సె పఢాయీ నహీఁ జాతీ యా ఫిర& ఉన్ పర్ తవజ్జహ్ నహీఁ దీ జాతీ.

నయీ నసల్ మెఁ ముస్బత్ రుజ్హాన్ పైదా కర్నె కేలియె ఔర్ ఇన్హెఁ జ్యాదా సె జ్యాదా ఈమాన్ దార్ బనానె కేలియె ఐసీ తాలీమ్ కొ రివాజ్ దేనే కీ జరూరత్ హై జొ ఇన్హెఁ పూరె తౌర్ పర్ సాహిబె కిర్దార్ షక్స్ బనా దె. తాలీమ్ హాసిల్ కర్నె కె బాద్ తలబా హమేషా సచ్ బోల్తే దిఖాయీ దె. ఝూలె సె భీ వొ ఝూట్ న బోలె. ఖుష్ ఖల్కీ సె లోగోఁ కె సాథ్ పేష్ ఆయేఁ. ఛోటోఁ సె మొహబ్బత్ కా సుబూత్ కరేఁ. ఔర్ బడోఁ కేలియె అప్నె దిల్ మెఁ ఎహెతెరామ్ రఖేఁ. అగర్ కోయీ మదద్ కా తాలిబె ఇల్మ్ హెూ తొ ఉస్ కీ మదద్ కరేఁ. తాలీమీ యాఫ్తా లోగ్ పూరె తౌర్ పర్ ముఆషిరె కేలియె ఐడియల్ హెూ. అగర్ తిజారత్ కరె తొ దియానత్ దారీ కా సుబూత్ పేష్ కరేఁ. వాదోఁ కొ పూరా కరేఁ. మామిలాత్ కొ సాఫ్ రఖేఁ. మజ్దూర్ కీ ఉజరత్ ఉస్ కె పసీనా సూఖ్ నె సె పెహెూలె అదా కరేఁ. ఉన్ కీ సమాజీ జిందగీ భీ ఆయినె కీ తరహ్ సాఫ్ హెూాఁ. కోయీ మజ్మూమ్ ఫేల్ ఉన్ సె సర్జద్ న హెూాఁ.

ఇన్ తమామ్ చీజోఁ కా బెహెూతర్ తౌర్ పర్ ఇసీ వక్త్ ఖయాల్ రఖా జా సక్తా హై, జబ్ కె తాలీమీ నిసాబ్ మెఁ ఐసె మజామీన్ కొ షామిల్ కియా గయా హెూ జొ ఇంసాన్ కొ ఇంసానీ వ అఖ్లాకీ ఇక్దార్ కీ తాలీమ్ దేతే హైఁ. ఎహెదె హాజిర్ మెఁ జబ్ కె జిద్దత్ కె నామ్ పర్ హర్ తరహ్ కీ బే రహ్ రవీ దేఖ్నె కొ మిల్ రహీ హై. అఖ్లాకీ తాలీమ్ కీ జరూరత్ ఔర్ జ్యాదా బఢ్ జాతీ హై. అఖ్లాకీ తాలీమ్ కె సాథ్ అగర్ దీనీ తాలీమ్ భీ స్కూలోఁ వ కాలేజోఁ మెఁ దీ జానే లగె తొ ఇస్ కె బడె ముస్బత్ ఫవాయద్ సామ్నె ఆయేఁగె. క్యూఁ కె మజ్హబె ఇంసానీ జిందగీ కేలియె ఇంతెహాయీ ఎహెమ్ హై. వొ హమేషా ఇంసాన్ కొ అచ్ఛీ బాతోఁ కా దర్స్ దేతా

హై. మజ్‌హబ్ కా ముత్‌మహ్ నజర్ హీ ఇంసాన్ కీ కామియాబీ హై. ఇస్లియె కె వొ ఇంసాన్ కీ కామియాబీ కేలియె ఉమ్దా తాలీమ్ దేతా హై. ఔర్ ముఖ్తలిఫ్ అందాజ్ సె ఇంసాన్ కొ అచ్ఛీ బాతేఁ సిఖాతా హై. దేఖా గయా హై కె జొ లోగ్ మజ్‌హబ్ కె పాబంద్ హొతేఁ హైఁ వొ న ఝూట్ బోల్తే హైఁ, న ఎహెద్ షిక్నీ కర్తే హైఁ, న లగ్‌వ్ బాతోఁ మెఁ వక్త్ జాయె కర్తె హైఁ, న బద్ అఖ్లాకీ కా ముజాహిరా కర్తె హైఁ, న అల్లాహ్ కె బందోఁ కొ సతాతె హైఁ, న నాజాయెజ్ ఖాతే హైఁ. బల్కె ఉన్ కీ ఖోషిష్ హొతీ హై కె వొ ఖల్కె ఖుదా కీ జ్యాదా సె జ్యాదా ఖిద్‌మత్ కరేఁ. ఔర్ బడె అజ్ర్ కె ముస్తహిక్ బనెఁ. హకీకత్ యహీ హై కె అగర్ తాలీమ్ కె సాథ్ ఇంసానీ వ అఖ్లాకీ ఇక్‌దార్ ఇంసాన్ కీ జిందగీ మెఁ దాఖిల్ హొ జాయె తొ సమ్‌ఝా జాయె కె ఇసె దునియా కీ బెష్ బహా నియమతేఁ మిల్ గయీ.

'తాలీమ్' అల్లాహ్ కీ తరఫ్ సె బనీ నొ ఎ ఇంసానీ ఇంసాన్ కేలియె ఎహెమ్ ఇన్‌ఆమ్ హై. క్యూఁ కె తాలీమ్ దీగర్ మఖ్లూకాత్ సె ఇంసాన్ కొ ముంతాజ్ కర్‌తీ హై. తాలీమ్ హాసిల్ కర్నె కె బాద్ హీ ఇంసాన్ అప్నె ముకామ్ వ మర్తబె కె లిహాజ్ సె జిందగీ గుజార్నె కె లాయక్ హొతా హై. ఇసీ లియె ఇస్లామ్ మెఁ ముసల్మానోఁ కొ హుసూలె తాలీమ్ కీ తర్గీబ్ దీ హై.

లేకిన్ యె బాత్ కాబిలె గౌర్ హై కె అగర్ తాలీమ్ ఇంసాన్ కొ ఇంసాన్ బనాతీ హై, ఉస్ కె ఔసాఫ్ వ సలాహియతోఁ కొ నిఖార్‌తీ హై తొ వొ తాలీమ్ ఇంతెహాయీ ఎహెమ్ హై. లేకిన్ జొ తాలీమ్ ఇంసాన్ కొ ఇంసానియత్ కె తకాజోఁ కీ తక్‌మీల్ కె బజాయె గైర్ ఇంసానీ హర్‌కతోఁ కె ఇర్‌తెకాబ్ పర్ ఆమాదా కర్తీ హై ఔర్ ఇస్ తాలీమ్ కె హుసూల్ కె బాద్ ఇంసాన్ మెఁ ఇంసానీ కదరోఁ కీ తక్మీల్ కా జజ్‌బా పైదా న హొతా హొ తొ వొ తాలీమ్ బె సూద్ హై.

ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

పత్రికా పర్యవేకులు మరియు వ్యవస్థాపకులు

మన్ర్‌పవక్త దొరి అలవొట్లు (సున్నత్)-నిద్ర లేవడం

1) నిద్ర లేచిన తరువాత, రెండు అరచేతులతో ముఖాన్ని మరియు కళ్ళను తడమాలి. అలా చేయడం వలన నిద్రా బద్ధకం వదులుతుంది.

అల్లాహ్ యొక్క ప్రవచనాలు

ముఫ్తీ ముహమ్మద్ తకీ ఉస్మానీ సాహబ్

సూరతుల్ తక్వీర్

ఈ సూరత్ మక్కీ అంటే మక్కాలో అవతరించింది, మరియు ఈ సూరత్‌లో 29 ఆయత్‌లు మరియు ఒక రుకూ ఉన్నాయి.

బిస్ మిల్లాహిర్ రెహ్మాన్ నిర్రహీమ్

అల్లాహ్ యొక్క నామంతో మొదలు పెడుతున్నాను ఎవరైతే కరుణించేవాడో, అమితమైన కరుణా స్వభావం కలవాడో

1 ఇజష్ షమ్సు కువ్విరత్ – ఎప్పుడైతే సూర్యుడను చుట్టివేయబడుతుందో

ఈ ఆయత్ నుండి 14 వ ఆయత్ వరకు కయామత్ (ప్రళయ లోకం) మరియు పరలోకంలో జరగబోయే సంఘటలను వివరించడం జరిగింది. సూర్యుడును మడత పెట్టేయడం అంటే ఎలా? దీని వాస్తవం ఒక్క అల్లాహ్‌కే తెలుసు. ఒక విషయం అయితే వివరించవచ్చు, అది ఏమిటంటే సూర్యుడను చుట్టివేసిన తరువాత దానిలో వెలుగు ఉండదు. అందుకే కొంత మంది ఈ ఆయత్ యొక్క అనువాదం ఈ విధంగా కూడా చేసారు, 'ఎప్పుడైతే సూర్యునిలోని వెలుగు అంతరించి పోతుందో.'

2 వ ఇజన్ నూజూముc కదరత్ మరియు ఎప్పుడైతే నక్షత్రాలు తెగి పడిపోతాయో

3 వ ఇజల్ జిబాలు సుయ్యిరత్

మరియు ఎప్పుడైతే కొండలను నడిపించడం జరుగుతుందో

4 వ ఇజల్ ఇషారు ఉత్తిలత్

మరియు ఎప్పుడైతే పదినెలల కడుపుతో ఉన్న ఒంటెలు వదిలివేయ బడతాయో

ఆ రోజుల్లో ఆడ ఒంటెలు అరబ్‌వారి దగ్గర పెద్ద ..... అంతే కాక ఒంటె కడుపుతో ఉంటే దాని ధర ఇంకా ఎక్కువ అవుతుంది. అదే పది నెలల కడుపుతో ఉంటే కనుక దాని ధర ఇంకా ఎక్కువ అయిపోతుంది. ఈ ఆయత్‌లో ఇలా చెప్పబడి ఉంది, 'ప్రళయ దినాన సమయాన అందరి పరిస్థితి ఎలా ఉంటుందంటే అంత విలువ ఉన్న పది నెలల ఒంటెలను కూడా పట్టించుకే పరిస్థితి ఉండదు. వాటిని వదిలి వేసి అందరూ ఏమీ పాలుపోక తిరుగుతూ ఉంటారు.

5 వ ఇజల్ ఉహూ షు హుషిరత్

మరియు ఎప్పుడైతే మృగాలు ఒక చోట చేర్చ బడతాయో

కయామత్ యొక్క భయంకరమైన వాతవారణాన్ని చూసి అడవి మృగాలు ఒకే చోట భయంతో చేరిపోతాయి. భయంకరమైన వాతావరణం ఏర్పడినప్పుడు ఒంటిరిగా వుండే బదులు ఒకరితో కలిసి ఒకరు ఉండటానికి ప్రయత్నిస్తారో అలాగే ఈ మృగాలు కూడా ఒక చోట చేరిపోతాయి.

6 వ ఇజల్ బిహారు సుజ్జిరత్

మరియు ఎప్పుడైతే సముద్రాలు పొంగించబడతాయో

సముద్రాలను పొంగించడం అంటే సముద్రాలలో సునీమీలను ప్రేరేపించడం అని కూడా చెప్పుకోవచ్చు. మరియు నదులు, సముద్రాలు ఒకటైపోతాయి.

ఇంకొక వివరణ కూడా చెప్పుకోవచ్చు. అది ఏమనగా, నదులు మరియు సముద్రాలలోని ఎండిపోవడం జరుగుతుంది మరియు నీటికి బదులుగా మంటలు రేపబడతాయి.

7 వ ఇజన్ నుఫూసు జువ్విజత్

మరియు ఎప్పుడైతే అందరినీ జోడీ జోడీలుగా చేయబడతారో

అంటే, ఒకొక్కరినీ రకానికి తగ్గటుగా నిలబడచేయబడతారు. అంటే విశ్వాసులంతే ఒకచోట మరియు అవిశ్వాసులంతా ఒకచోట. ఇంకా అర్థమయ్యేటట్లు చెప్పాలంటే పవిత్రులంతా ఒక చోట మరియు అపవిత్రులంతా మరొక చోట చేర్చబడతారు.

8 వ ఇజల్ మౌఊదతు సుఇలత్

మరియు ఏ అమ్మాయినైతే జీవించి ఉండగానే పాతి పెట్టడం జరిగిందో, ఆమెను అడగడం జరుగుతుంది,

9 బి అయ్యి జంబిc కుతిలత్

ఏ తప్పు వల్ల శిక్ష ఇవ్వడం జరిగిందని

ఆటవిక రోజుల్లో అంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి కాలం కంటే ముందు ఆడజన్మని దరిద్రంగా భావించేవారు. కొన్ని తెగలలోనైతే ఇంట్లో ఆడ పిల్ల పుడితే సిగ్గుతో ఆమెను బ్రతికుండగానే పాతి పెట్టేవారు. కియామత్ రోజున ఆ పాపను తెచ్చి, 'ఏ తప్పువల్ల నీకు ఆ శిక్ష లభించింది' అని అడగడం జరుగుతుంది. అంటే దీని అర్థం ఆ తప్పు చేసిన కిరాతకులని ఎవరైతే అతి దారుణంగా ఆ పాపను బ్రతికుండగానే పాతిపెట్టారో వారిని శిక్షించడం అన్న మాట.

10 వ ఇజస్ సుహుఫు నుషిరత్

మరియు ఎప్పుడైతే మన క్రియల చిట్టా తెరవబడుతుందో

11 వ ఇజన్ సమాఉ కుషితత్

మరియు ఆకాశం యొక్క తోలును ఒలిచి వేయడం జరుగుతుందో

12 వ ఇజల్ జహీము సుయ్యిరత్

మరియు ఎప్పుడైతే నరకాన్ని రగిలించబడుతుందో

13 వ ఇజల్ జన్నతు ఉజ్లిఫత్

మరియు ఎప్పుడైతే స్వర్గాన్ని దగ్గర చేయబడుతుందో

14 అలిమత్ నఫ్సుమ్ మా అహ్జరొత్

అప్పుడు అందరికీ తాము తాము ఏమి చేసామన్నది తెలిసిపోతాయి

15 ఫలా ఉక్ సిము బిల్ ఖున్నస్

ఇప్పుడు నేను ఆ నక్షత్రాలపై ప్రమాణం చేస్తాను, ఏవైతే తిరుగు ప్రయాణం చేస్తాయో (అంటే వెనుక దిశ వైపు ప్రయాణిస్తుంటాయో)

16 అల్ జవారిల్ కున్నస్

ఏవైతే ప్రయాణిస్తూ ప్రయాణిస్తూ మాయమైపోతాయో

నక్షత్రాలలో కొన్ని ఒకొక్కసారి తూర్పు నుండి పడమరకు ప్రయాణిస్తునట్టు కనిపిస్తాయి మరొకసారి పడమర నుండి తూర్పునకు ప్రయాణిస్తున్నట్టు కనిపిస్తాయి. వీటిని చూస్తూవుంటే ఒక వైపునకు వెళ్తూ వెళ్తూ ఒక్క సారిగా తిరుగు ప్రయాణం చేస్తున్నట్లుగా కనిపిస్తాయి. అలా వెళ్తూ వెళ్తూ మాయమైపోతాయి. ఒక్కసారిగా వాటిని చూస్తుంటే ఎలా అనిపిస్తుందంటే అని ఒక్కసారిగా క్రిందకు వంగి కూర్చుని మాయమయిపోయినట్టుగా కనిపిస్తాయి.

ఈ నక్షత్రాల ప్రయాణాన్ని నిశితంగా పరిశీలిస్తే, ఈ ప్రయాణం అల్లాహ్ యొక్క మహత్యమేనని అర్థమౌతుంది. అందువల్లే ఈ సందర్భంగా వాటి పై ప్రమాణం చేయబడినది.

17 వల్ లైలి ఇజా అస్ అస్

మరియు రాత్రి మీద ప్రమాణం, ఎప్పుడైతే అది సెలవి తీసుకుంటుందో

18 వస్ సుబ్హి ఇజా తనఫ్ఫస్

మరియు ఉదయానిపై (ప్రమాణం), ఎప్పుడైతే అది ఊపిరి పీల్చుకుంటుందో

శుభోదయాన చల్లటి గాలి వీస్తూ ఉంటుంది. దానిని 'బాదె నసీమ్' అని అంటారు. అలా గాలి వీయడాన్ని పీల్చడంగా అభివర్ణించడం జరిగింది.

19 ఇన్నహూ లకౌలు రసూలిc కరీమ్

ఇది (అంటే ఖుర్ఆన్) ఒక మహోన్నతమైన దైవదూత ద్వారా పంపబడిన వాక్కులు

ఇక్కడ దైవ దూత అంటే హజ్రత్ జిబ్రాయీల్ అలైహిస్సలామ్ గారు అని అర్థం. వీరు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి వద్దకు వహీ (దైవ సందేశాన్ని) తెచ్చేవారు.

20 జీ కువ్వతిన్ ఇ౮ద జిల్ అర్ష్ి మకీన్

ఎవరైతే చాలా బలవంతులో, అర్ష్ వాని (అంటే అల్లాహ్) వద్ద (అతడకి) పెద్ద స్థాయి వుందో

21 ముతాఇన్ సమ్మ అమీన్ అక్కడ అతడి మాట చెల్లుతుంది, అతడు నమ్మదగిన వాడు

అంటే ఇతర దైవదూతలు అతడి మాటలను సిరసావహిస్తారు.

22 వమా సాహిబుకుమ్ లి మజ్ నూన్

మరియు (ఓ మక్కా ప్రజలారా!) మీతో పాటూ ఉండే వీరు (అంటే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు) మతిస్థిమితం లేని వారు కాదు

23 వ లకద్ రఆహు బిల్ ఉఫుక్ిల్ ముబీన్

మరియు ఇది ఒక వాస్తవం, వారు ఆ దైవదూతను మొత్తం ఆకాశంలో (ఆకాశమంతా ఆవరించి ఉండడాన్ని) చూసారు

హజ్రత్ జిబ్రయీల్ అలైహిస్సలామ్ గారు ఎప్పుడూ ఎవరో ఒక మనిషి రూపంలో హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి వద్దకు వచ్చేవారు. కానీ ఒకసారి హుజూర్ అఖ్‌దస్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు అతడిని అసలు రూపంలో చూడాలనుకుంటున్న కోరికను వెళ్ళబుచ్చారు. ఆ సమయంలో ఆకాశంలో తన అసలు రూపంలో కనిపించారు. ఈ ఆయత్‌లో ఆ విషయమే చెప్పబడి ఉంది. (దీని గురించి సూరయె నజమ్‌లో మరింత వివరించి చెప్పబడి ఉంది)

24 వమా హువ అలల్ గైబి బిజనీన్

మరియు వారు గైబీ విషయాలను చెప్పడంలో ఎటువంటి పిసినారి తనం చేయరు

అంటే హుజూరె అక్‌దస్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికి వహీ ద్వారా ఏ విషయలైతే తెలియజేయబడతాయో, వారు ఆ విషయాలను దాచి పెట్టకుండా అందరి ముందు తెలియచేస్తారు. అనాగరిక సమయంలో అంటే ప్రవక్త గారి కంటే ముందు కాలంలో కాహిన్ అని పిలవబడేవారు కూడా గైబీ విషయలాను చబుతారు అని ప్రచారంలో ఉండేది. వాళ్ళు షైతానులతో స్నేహం చేసి వారికి తెలిసిన అబద్దపు మరియు నిజమైన వార్తలను తెలుసుకునేవారు. ప్రజలు అడిగెతే ఫీజు తీసుకునే చెప్పేవారు. ఫీజు లేకుండా ఏ విషయాన్ని చెప్పేవారు కాదు.

ఇక్కడ ఈ విషయాన్నే ప్రస్తావిస్తూ అల్లాహ్ తఆలా కాఫిర్‌లను ఉద్దేసిస్తూ ఇలా అన్నారు, 'మీరు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని కాహిన్ అని అంటున్నారు. మీరు చెప్పే ఆ కాహిన్‌లెతే మీకు అవాస్తవాలను చెప్పడంలో కూడా పిసినారి తనం చూపుతారు.

మరియు డబ్బులు తీసుకోకుండా మీకు ఏమీ చెప్పరు. కానీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తనకు తెలిసిన విషయాలను తెలియజేయడంలో పిసినారి తనం చూపరు కదా, వాటిని చెప్పడానికి ఎటువంటి ఫీజు కూడా తీసుకోరు.

25 వమా హువ బి కౌలి షైతానిర్రజీమ్

మరియు ఇది (ఖుర్ఆన్) ఏ వెలివేయబడ్డ షైతాన్ (సొంతగా చెబుతన్న) వాక్కులు కావు

26 ఫ ఐన తజ్ హబూన్ మీరు ఎటువైపునకు వెళుతున్నారు?

27 ఇన్ హువ ఇల్లా జిక్ రుల్ లిల్ ఆలమీన్

ఇది ఇహలోకంలోని వారికి ఒక ఉపదేశం,

28 లి మన్ షా అ మిన్ంc కుమ్ అన్ంc యస్తకీమ్

మీలోని ప్రతి ఒక్కరికి ఎవరైతే సరియైన దారిలో నడవాలనుకుంటున్నారో.

29 వమా తషా ఊన ఇల్లా అన్ంc యషా అల్లాహు రొబ్బుల్ ఆలమీన్

మనము అనుకున్నది ఏమీ అవ్వదు, ఒక్క అల్లాహ్ అనుకున్నది తప్ప–ఎవరైతే లోకాలన్నిటి యొక్క పాలకుడో

(పే నం: 24 తరువాయి)

13. వీరికి తన ఉమ్మత్ యొక్క సిఫారసును చేసే ఉన్నతమైన స్థానం కల్పించబడినది.

14. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహిహి వసల్లమ్ గారిని విశ్వసించాలని మరియు వారికి సహాపడాలని, వీరికంటే ముందు వచ్చిన ప్రవక్తలు మరియు రసూల్‌లతో ప్రమాణం చేయించుకోబడినది.

15. వారు ఇచ్చిన ఉపదేశాలను తప్పక పాటించడం మన పై విధి చేయబడినది.

16. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి తరువాత కయామత్ వరకు ఎటువంటి నబి మరియు రసూల్ రారు. ఎవరైనా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి తరువాత తాను ప్రవక్తనని ప్రకటించినచో, ఖచ్చితంగా వాడు అబద్ధం చెబుతున్నాడు మరియు మోసగిస్తున్నాడు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి చర్యలు (సున్నత్)

ఇఫ్తార్ సమయంలో చేయవలసిన ప్రార్థన

1) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇఫ్తార్ చేసేటప్పుడు ఈ ప్రార్థన చేసేవారు,

'అల్లాహుమ్మ లక సుమ్తు వ అలా రిజ్కిక అఫ్తర్తు'

భావం: ఓ అల్లాహ్! నేను మీ కోసం ఉపవాసం (రోజా) ఉన్నాను మరియు నీవు ప్రసాదించిన తిండి పదార్థాలతోనే నేను ఉపవాసం విరమిస్తున్నాను (ఇఫ్తార్ చేస్తున్నాను).

శుభ మాసం

మౌలానా మంజూర్ నోమానీ (రెహ్)

కాలల్లాహు తఆలా, 'యా అయ్యుహల్లజీన ఆమనూ కుతిబ అలైకుము స్సియాము కమా కుతిబ అలల్లజీన మిన్ కబ్లికుమ్ ల అల్లకుమ్ తత్తకూన్. (అల్ బఖర: 180)

వివరణ: ఇస్లాం యొక్క మౌలిక సూత్రాలు అయిదు అని మనకందరికి తెలుసు. అవి ఏమనగా అల్లాహ్ యొక్క ఏకత్వం, రోజూ ఐదు పూటల నమాజు, జకాత్, రమజాను నెలలో రోజాలు మరియు హజ్ చేయడం.

రోజాకు సంబంధించి, దాని ప్రత్యేకతలు దివ్య ఖుర్ఆనులో చాలా స్పష్టంగా మరియు సవివరించి పేర్కొనబడడం జరిగింది. ఖుర్ఆన్‌లోని సూరయె బఖరాలో రోజాను విధిగా ప్రకటించిన తరువాత 'లఅల్లకుమ్ తత్తకూన్' అని సెలవీయడం జరిగింది. అంటే రోజా యొక్క ఉద్దేశ్యం 'మనందరిలో భయభక్తులను' జనియింపచేయడమే అని అర్థమౌతుంది.

అల్లాహ్ మానవుని సృష్టించేటప్పుడే అతనిలో ఇతర ప్రాణులలాగానే అన్ని అవసరాలతోనే రూపొందించాడు. అంతే కాక అతనిలో మానవత్వం, పశుతత్వం (జంతువుల మనసతత్వం), దైవదూతల గుణం, దానవుల గుణాలన్నిటినీ కలగలపి రూపొందించాడు.

మానవునిలోని ప్రత్యేకత మరియు గొప్పదనం ఏమిటంటే ఈ గుణాలలోని మంచివాటిని ఉపయోగించి చెడు లక్షణాలను అణిచివేయాలి. అంటే చెడు లక్షణాలను అధిగమించాలంటే మంచి లక్షణాలను అనుసరించాలి. అప్పుడే చెడు లక్షణాలు దాసోహమంటాయి.

రోజా యొక్క అసలు ఉద్దేశ్యం కూడా ఇదే. అంటే మంచి లక్షణాలు అయిన మానవత్వాన్ని, దైవ దూతల గుణాన్ని, దానవుల గుణాన్ని అల్లాహ్ యొక్క ఆదేశాలకు నిబద్ధం చేయడమే. ఇస్లాం యొక్క విశ్వాసాల యొక్క బాధ్యతలను నెరవేర్చేలా చేయడమే. ఒక విశ్వాసిగా అల్లాహ్ యొక్క దృష్టిలో గెలవాలంటే ఇస్లాం యొక్క విశ్వాసాలను తప్పని సరిగా నెరవేర్చాలి. అందుకే ఈ ఒక్క ఉమ్మత్‌కే కాదు, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి కంటే ముందు పంపబడిన ధర్మాలన్నిటిలోనూ రోజా (ఉపవాసం) యొక్క ఆదేశం ఇవ్వబడినది. ఈ ఉమ్మత్‌ను ఉద్దేశిస్తూ ఖుర్ఆన్‌లో ఇలా సెలవీయబడినది: 'యా అయ్యుహల్లజీన ఆమనూ కుతిబ అలైకుము స్సియాము కమా కుతిబ అలల్లజీన మిన్ కబ్లికుమ్ ల అల్లకుమ్ తత్తకూన్. (అల్ బఖర: 180) అంటే 'ఓ విశ్వాసులారా! పూర్వ సమాజాలపై (ఉమ్మత్‌లపై) ఏ విధంగా ఉ పవాసాలు విధి చేయబడ్డాయో, ఆ విధంగానే మీ పైన కూడా విధి చేయడం జరిగింది. దీనివల్ల

మీరు భయభక్తులు కలవారు అవుతారని.'

ఉపవాసం (రోజా) మానవుని లోపల ఉన్న పశువు తత్వాన్ని దూరం చేస్తుంది. మరియు అదే సమయాన వీరిని దైవనిబద్ధులుగా మారుస్తింది. ఉపవాసం వల్ల కలిగే ఆకలిదప్పులు, కష్టనష్టాలను ఓర్చుకునేలా చేస్తాయి అంతే కాక ఇస్లాం యొక్క విశ్వాసాలకు అనుగుణంగా నడిచే క్రమంలో కలిగే బాధలను కూడా అధిగమించే ఓర్పును నేర్పుతాయి. అందుకే దింతకు ముందు ఉన్న ఉమ్మత్‌లకు కూడా రోజా ఉండమని ఆదేశాలు ఇవ్వబడ్డాయి. ఆ ఉపవాసాల యొక్క షరతులు మరియు పాటించే క్రమం, పద్ధతులలో ఆ నాటి పరిస్థుతులకు, వాతావరణానికి మరియు నివసించే ప్రదేశానికి అణుగుణంగా ఉండేవి.

అయితే, మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఉమ్మత్‌కు (అంటే ప్రళయం వచ్చే వరకు) మాత్రం నెల రోజులు ఉపవాసాలు తప్పనిసరిగా ఉండాలని సూచించబడినది. ఉ పవాస సమయాన్ని సూర్యోదయానికి ముందు నుండి సూర్యాస్తమం తరువాత వరకు నిర్ణయించబడినది. ఆలోచించి చూస్తే, ఈనాటి పరిస్థుతులకు ఈ సమయం అన్ని విధాలుగా ఉత్తమం అనడంలో అతిసయోక్తి లేదు. ముందు వచ్చిన ఉమ్మత్‌లకు ఆదేశించినట్టుగా ఇంత కంటే ఎక్కువ సమయం అంటే ఉదాహరణకు పగలు మరియు రాత్రి అది కూడా సూర్యోదయానికి ముందే సెహెరీ చేయాలని గానీ లేక సంవత్సరానికి రెండు మూడు నెలలు ఉపవాసం ఉ ండాలని సెలవిచ్చినట్లయితే ఈ ఉమ్మత్‌లోని ఎక్కువ మంది ఈ విధిని పాటించకుండా ఉ ండేవారు మరియు ఇలా చేసి నరకంలోకి పంపించబడడానికి అర్హత సాధించి ఉండేవారు. అతి ముఖ్యంగా అల్లాహ్ యొక్క కరుణా కటాక్షాలకు దూరమయిపోయేవారు. అంతే కాక ఇహలోక పరంగా చూసినా ఆనారోగ్యానికి పాలవుతారు.

ఇవన్నీ ఒక ఎత్తయితే మరొక ఎత్తు ఏమిటంటే, రోజా ఉండవలసిన నెల అయిన రమజాను ఎంతో విశిష్టమైనది.

ఈ మాసం పవిత్ర ఖుర్‌ఆన్ అవతరించిన మాసం.

ఈ మాసంలో ఒక రాత్రి మనకు బహుమతిగా ఇవ్వబడినది. అందులో ఎన్నో శుభాలు మరియు అల్లాహ్ యొక్క ప్రత్యేకమైన కటాక్షలు దాగి ఉన్నాయి.

ఈ మాసంలో పగటి పూట ఉపవాసముండటమే గాక రాత్రి ఇషా నమాజు తరువాత తరావీహ్ పేరిట ఒక ప్రత్యేకమైన ప్రార్ధన కూడా ఇవ్వబడినది.

ఈ మాసంలో అందరూ పగటి పూట ఉపవాసం మరియు రాత్రిళ్ళు ప్రత్యేక ప్రార్ధనలు చేస్తూ గడపడం వలన ఎటు చూసినా పవిత్ర భావం మరియు పవిత్రమైన తేజస్సుతో ఈ ఇహలోకం వెలిగిపోతూ ఉంటుంది.

హదీసు ఆణిముత్యాలు

మౌలానా ముహమ్మద్ మంజూర్ నోమానీ (రెహ్)

హజ్రత్ సల్మాన్ ఫార్సీ రజియల్లాహు అన్హు గారి ఉల్లేఖనం ప్రకారం, 'షాబాన్ మాసం చివరి తేదీన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా సెలవిచ్చారు:

ఓ ప్రజలారా! ఒక గొప్ప, శుభప్రదమైన మాసం తన ఛాయను మీ పై ప్రసరించబోతోంది. ఆ పవిత్ర నెలలో ఒక రాత్రి (షబ్ ఎ కదర్) వెయ్యి మాసాలకాన్నా గొప్పది (శ్రేష్టమైనది). ఆ మాసం యొక్క ఉపవాసాలను, అల్లాహ్, మీ పై విధి చేశాడు (తప్పక పాటించాలి). ఆ మాసంలోని రాత్రులలో అల్లాహ్ సన్నిధిలో ఆరాధనలను (తరావీహ్ నమాజును మన కోసం) నఫిల్ చేసి ఉ –న్నాడు.

ఎవరైతే ఈ మాసంలో అల్లాహ్ యొక్క సాన్నిహిత్యం మరియు ప్రసన్నత కోసం ఒక ఆరాధన (మంచి పని, నేకీ) చేస్తారో వారికి ఇతర దినాలలో (అంటే రమజాను కాక ఇతర దినాలలో) ఒక విధి (ఫరజ్) చేస్తే ఎంత పుణ్యం లభిస్తుందో (ఒక నఫిల్ పనికి లేదా ఆరాధనకు) అంతే సమానంగా పుణ్య ఫలం లభిస్తుంది. అలాగే ఈ మాసంలో (ఒక ఫరజ్) ఒక విధి చేయబడిన ఆరాధనని నిర్వహిస్తే ఇతర రోజులలో 70 విధులు నిర్వహిస్తే ఎంత పుణ్యం లభిస్తుందో దానితో సమాధానంగా పుణ్యం లభిస్తుంది.

ఇది (ఈ మాసం) సహనం వహించవలసిన మాసం. సహనానికి ప్రతిఫలంగా స్వర్గం లభిస్తుంది. ఇది (ఇతరులపై) సానుభూతి చూపవలసిన మాసం. ఈ మాసంలో విశ్వాసుల రోజీ వృద్ధి చేయబడుతుంది. ఎవరైనా ఈ నెలలో (దైవ ప్రసన్నత, పుణ్యఫలాలను ఆశిస్తూ) ఒక ఉ –పవాసికి (రోజా ఉన్నవారికి) ఇఫ్తార్ చేయిస్తే అతని పాపాలు క్షమించబడతాయి. (అతడికి) నరకాగ్ని నుండి విముక్తి లభిస్తుంది. అతనికి ఉపవాసం ఉన్నవారికి కలిగే పుణ్యంతో సమానంగా పుణ్యం లభిస్తుంది. అయితే (ఇక్కడ తెలుసుకోవలసినది ఏమనగా) ఉపవాసం ఉన్నవారికి లభించే పుణ్యంలో ఎటువంటి కోత కలగదు.

అప్పుడు అక్కడ ఉన్నవారు, 'ఓ దైవ ప్రవక్తా! మాలో ప్రతి ఒక్కరికీ ఇఫ్తార్ చేయించేంత స్థోమత లేకపోతేనో? (పేదవారు ఇంత గొప్ప పుణ్యానికి దూరమైపోతారు కదా!) అని ప్రశ్నించారు. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు, 'కొంచెం మజ్జిగతో లేక ఒక గుక్కెడు నీటితో ఇఫ్తార్ చేయించినా దైవం అతనికి అదే పుణ్యాన్ని ప్రసాదిస్తాడు' (అని సెలవిచ్చారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇలా అన్నారు)

ఎవరైనా ఒక రోజెదార్‌నకు (ఉపవాసం ఉన్నవారికి) కడుపునిండా భోజనం పెడితే,

అతనికి అల్లాహ్ (ఖయామత్ రోజున) హౌజె కౌసర్ నుండి తనివితీరా త్రాగిస్తారు. (ఆ పానీయం) త్రాగిన తరువాత ఇక అతనికి ఎప్పటికీ దాహం వేయదు. చివరికి అతడు స్వర్గం లోనికి ప్రవేశిస్తాడు.

ఈ నెలలోని మొదటి భాగం కారుణ్యం, మధ్య భాగం క్షమాపణ, చివరి భాగం నరకాగ్ని నుండి విముక్తి కోసం ప్రత్యేకించబడింది. ఎవరైతే ఈ మాసంలో తన తన సేవకుల పని భారాన్ని తగ్గిస్తారో, అల్లాహ్ వారిని క్షమిస్తాడు. వారికి నరకాగ్ని నుండి విముక్తి ప్రసాదిస్తాడు.'

(బైహకీ – ఈమాన్ అధ్యాయనం)

<u>వివరణ:</u> పైన పేర్కొన్న హదీసులో మహా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు సవివరంగా రమజాను మాసము యొక్క శుభాలను మరియు ఘనతను పేర్కొన్నారు. అంతే కాక, ఈ మాసంలో ఒక రాత్రి గురించి వివరించారు. ఆ రాత్రి వేయి మాసాలకాన్నా ఘనమైనదిగా పేర్కొన్నారు. ఇదే విషయాన్ని ఖుర్ఆన్‌లోని సూరయె ఖదర్‌లో సెలవీయబడినది. ఇంకా వివరణగా చెప్పాలంటే, వేయి మాసలలో 30 వేల రాత్రులు ఉంటాయి.

అల్లాహ్ యొక్క సామీప్యతను మరియు వారి యొక్క ప్రసన్నతను కోరుకునే దాసులు ఆ ఒక్క రాత్రిలో ఎంత దూరం ప్రయాణించగలరో ఊహించనుకూడాలేము. అర్థం అయ్యేలా వివరించాలంటే, పూర్వం రోజులు నెలలు సంవత్సరాల తరబడి ప్రయాణించినా చేరుకోలేని గమ్యాలను ఈ రోజుల్లో విమానాలు మరియు కొత్త ప్రయాణ సౌకర్యాలతో మనము గంటల్లో చేరుకోగలుగుతున్నాము. అలాగే కొన్ని వేల రాత్రులలో ధ్యానం చేసినా చేరుకోలేని సామీప్యతను ఈ ఒక్క రాత్రిలో ఆరాధనలు మరియు ధ్యానం చేసి చేరుకోవచ్చును.

ఇదే విధంగా, ఈ మాసంలో ఒక సున్నత్ లేదా ఒక సత్కార్యం ఆచరిస్తే దానికి ఒక ఫర్జ్ తో సమానంగా మరియు ఫర్జ్ కార్యం నెరవేరుస్తే దానికి బదులుగా 70 ఫర్జ్‌ల పుణ్యం ప్రసాదించబడుతుందని మాహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు సెలవిచ్చారు. ఇక్కడ గమనించాల్సిన విషయమేమిటంటే లైలతుల్ ఖదర్ లో లభించే పుణ్యాలు ఆ ఒక్క రాత్రికే. కానీ ప్రతీ మంచి పనికీ 70 రెట్లు ఎక్కువ పుణ్య ఫలం రమాజాను నెల మొత్తం ఇవ్వబడుతుంది. అల్లాహ్ మనందరికీ ఈ వాస్తవాల పట్ల గట్టి విశ్వాసం కలిగేలా చేయుగాక మరియు ఈ వాస్తవాల ద్వారా ప్రయోజనం పొందేలా చేయుగాక. (ఆమీన్)

అలాగే రమజాను మాసం సానుభూతి మరియు సహనాల (సబర్) మాసం అని పేర్కొనడం జరిగినది. అరబీ భాషలో 'సబర్' అంటే అల్లాహ్ యొక్క ప్రసన్నత పొందుటకు తమ తమ మనోకాంక్షలను అణచి వేయడం మరియు అల్లాహ్ వైపు నడిచే దారిలో కలిగే కష్ట నష్టాలను సహించడం అని అర్థం. అసలు ఉపవాసం యొక్క ఉద్దేశ్యం కూడా ఇదే. అంతే కాక ఉపవాసం ఉండడం వల్ల ఆకలి బాధ ఏమిటో తెలిసి వస్తుంది. అలా మనలో పేదవారి పట్ల

సానుభూతి మరియు వారికి సహాయం చేయాలన్న భావన కలుగుతుంది. పట్టెడు అన్నం కొరకు అలమటించే వారి కోసం చేతనైనంత ఏదో ఒకటి చేయాలన్న తపన పుడుతుంది. అందుకే రమజాను మాసం నిస్సందేహంగా సహనం, సానుభూతుల మాసమే.

మరొక ముఖ్యమైన విషయము ఏమిటంటే, రమజాను మాసంలో విశ్వాసులందరి రిజ్క్ లో వృద్ధి కలుగుతుంది. ఈ విషయం విశ్వాసులందరికీ తెలిసిన విషయమే. ఉదాహరణకు రమజాను నెలలో రకరకాల పళ్ళు వంటివి విస్తారంగా లభిస్తాయో మగితా పదకొండు నెలలో అలా లభించవు. ఇది కూడా అల్లాహ్ తన విశ్వాసుల కోసం చేసిన ఏర్పాటు వల్లే సాధ్యమవుతుంది.

రమజాను మాసంలో ప్రయేజనం పొందే వారు మూడు రకాలుగా ఉంటారు. వీరిలో స్వచ్ఛీలురు మరియు దైవభీతి కలవారు మొదటి రకంగా చెప్పుకోవచ్చు. వీరు ఎల్లప్పుడూ పాపాల నుండి దూరంగా ఉండడానికి పూర్తిగా ప్రయత్నిస్తారు. ఎప్పుడైనా పొరపాటుగా ఎటువంటి తప్పు జరిగినా, వారు వెంటనే అల్లాహ్ యొక్క క్షమాపణలు కోరుకుంటారు (అంటే తౌబా చేస్తారు). తమ పాపాలను అల్లాహ్ యొక్క కరుణతో కడిగేసుకుంటారు. అలాంటి వారిపై రమాజాను నెలలోని మొదటి రాత్రి నుండే అల్లాహ్ యొక్క కారుణ్యం కురవడం ప్రారంభమవుతుంది. అందుకే రమజాను యొక్క మొదటి భాగాన్ని కారుణ్యంగా అభివర్ణించడం జరిగింది.

ఇక రెండో వర్గం వారు మొదటి వర్గానికి చెందినవారిలో స్వచ్ఛీలురు మరియు దైవభీతి కలవారు కాకపోయినా మరీ చెడ్డవారు, పనికిమాలినవారు కాదు. ఇలాంటి వారు రమాజాను మొదలు అయినప్పటినుండి నమాజు, రోజా, ఆరాధనలు మరియు మంచి కార్యాలు చేస్తూ తమ పరిస్థిని మెరుగుపరుచుకుంటారు. అల్లాహ్ యొక్క కారుణ్యానికి మరియు వారి క్షమాపణలకు అర్హులుగా తయారు అవుతారు. ఈ విధంగా, అల్లాహ్, ఈ వర్గం వారిపై కూడా కనికరించి వారిని కూడా క్షమాణకు అర్హులుగా ప్రకటిస్తారు.

ఇక పోతే మూడో వర్గం వారు తమ చెడు ప్రవర్తనలతో, తాము చేసిన పాపాల మూలంగా పూర్తిగా నరకానికి అర్హులుగా తయారు అవుతారు. వాళ్ళు కూడా రమజాను ప్రారంభమైన రోజు నుండి మిగతా వారితో కలిసి ఎంతో కొంత ప్రార్ధనలు చేయడం, రోజాలు ఉండడంతో పాటుగా, అల్లాహ్‌తో కొద్దో గొప్పో క్షమాపణలు కోరుకుని ఏదో ఒక విధంగా తాము చేసిన పాపాలను కడిగేసుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. ఈ విధంగా రమజాను చివరి దశలో (అల్లాహ్ యొక్క కారుణ్యం ఉచ్ఛ స్థితిలో ఉండేటి ఈ దశలో) అల్లాహ్ వారిని కూడా క్షమించి, నరకం నుండి విముక్తి ప్రసాదిస్తారు.

షబ్ ఎ బరాత్

ముఫ్తీ తకీ ఉస్మానీ సాహబ్ (దా.బ)

ఇస్లాం కాలెండర్ నెలలలోని ఒక నెల అయిన షాబాన్ మాసం మొదలు అయ్యిపోయింది. మరియు ఈ నెలలో ఒక శుభమైన రాత్రి 'షబ్ ఎ బరాత్' రాబోతోంది. దీని గురించి వివరంగా చెప్ప బోయేముందు ఒక విషయాన్ని మీముందు ఉంచడం ఎంతైనా అవసరమే. అది ఏమిటంటే,

మనము అనుకున్నట్లుగా, మరియు మనకు నచ్చిన విధంగా ఒక దారిని అనుకుని దాని ప్రకారంగా నడవడం ఇస్లాం కాదు. అసలు విషయం చెప్పాలంటే ఇస్లాం ధర్మం అసలు అనుసరించడం. ఐతే ఎవరిని అనుసరించాలి?

మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని, వారి అనుచరులను (సహబాలను), వారి తరువాత వారిని (తాబఈలను), వారి తరువాత వారిని (తబే తాబఈలను) మరియు దైవ సమ్మతి పొందిన మన మత పెద్దలను అనుసరించాలి.

షబె బరాత్ యొక్క విశిష్టతలు స్వయంగా మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు సెలవిచ్చినట్లుగా పది మంది సహబాల వరకు నివేదించారు. ఇస్లామీ చరిత్రలోని ఉన్నతమైన రోజులుగా చెప్పుకోదగిన ఖైరుల్ కురూన్‌ల సమయంలో (అంటే ప్రవక్త గారి అనుచరుల కాలం, వారి తరువాత వచ్చిన వారి కాలం (తాబఈన్‌ల కాలం) మరియు వారి తరువాత వారి కాలాలలో (తబె తాబఈన్‌ల కాలం)) షబె బరాత్ యొక్క శుభాల నుండి లబ్ధి పొందడం జరిగింది. ఆ రోజుల్లోని ప్రజలు షబె బరాత్ రోజున ప్రత్యేకంగా ప్రార్ధనలు చేసేవారు. చెప్పాలంటే ఈ రాత్రి శుభాల మరియు కరుణా కటాక్షాలు కురిపించే రాత్రి. ఈ రాత్రి ప్రార్ధనలు చేస్తే అల్లాహ్ యొక్క కరుణా కటాక్షాలు కురుస్తాయి మరియు పుణ్యాలు (నేకీలు) కూడా లభిస్తాయి. మరియు ఈ రాత్రికి ఒక ప్రత్యేకమైన స్థానం కూడా ఉంది.

కానీ ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఈ రాత్రిలో ఇలాగే ప్రార్ధనలు చేయాలి, అలాగే చేయాలి అన్న నియమ నిబంధనలు మాత్రం అసలు లేనే లేవు. ఈ విషయం ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే కొందరు తమకు తోచిన విధంగా షబ్ ఎ బరాత్ లో ఇలాగే నమాజు చదవాలి అని చెబుతారు. ఇది సరి కాదు. మనకి తెలిసిన నఫిల్ ప్రార్ధనలలో ఎన్నైనా ఓపికున్నంత వరకూ చేయవచ్చు. ఉదాహరణకి నఫిల్ నమాజులు చదవచ్చు, ఖురాన్ పఠించవచ్చు, అల్లాహ్ యొక్క నామస్మరణ చేసుకోవచ్చు, మన ప్రవక్త గారి దరూద్ చదవచ్చు, దుఆ చేయవచ్చు. అన్ని చేయచ్చు కానీ ఒకే విధంగా చేయాలనడం తప్పు. ఎటువంటి ఆధారాలు లేవు.

ఇంకో ముఖ్యమైన విషయం ఏమిటంటే షబె బరాత్ లో కబరస్తాన్ వెళ్ళడం! మన ప్రవక్త

సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు షబె బరాత్ నాడు ఒక సారి కబరస్తాను వెళ్ళారు. కానీ ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తమ జీవితం మొత్తంలో ఒక సంవత్సరమే కబరస్తానుకు వెళ్ళారు. ఇది గమనించకుండా మనందరమూ ప్రతీ సంవత్సరం షబె బరాత్‌కి కబరస్తాన్ వెళ్ళడం తప్పనిసరి అని అనుకుంటాము. కబరస్తానుకు వెళ్ళకపోతే షబె బరాత్ అవ్వలేదని అనుకుంటాము. అలా వెళ్ళడం కూడా ఆ రాత్రి యొక్క ప్రార్ధనలోని భాగమని అనుకుంటాము. కాని అలా కానే కాదు.

మా తండ్రి గారైన ముహమ్మద్ షవీ రహ్మతుల్లాహి అలైహి గారు ఒక& విషయాన్ని ఎప్పుడూ చెబుతూ ఉండేవారు. 'ఏదైనా ఒక విషయాన్ని మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఎంత ప్రాధాన్యతతో అమలు చేసారో మనము కూడా ఆ విషయానికి అంతే ప్రాముఖ్యతను ఇవ్వాలి. అంతే కంటే తక్కువా చేయకూడదు మరియు ఎక్కువా చేయకూడదు.' అందుకే మన ప్రవక్త గారు మొత్తం జీవితంలో షబె బరాత్ నాడు ఒక్క సారే కబరస్తాన్‌కు (జన్నతె బకీ) వెళ్ళారు. అంటే మనము కూడా జీవితంలో ఒక సారే వెళ్దాము. అంతే కానీ అలా వెళ్ళడం షబె బరాత్‌లోని ఒక భాగము అనుకుంటే మాత్రము తప్పే.

ఇంకో ముఖ్యమైన విషయము ఏమిటంటే, ఈ ప్రత్యేకమైన రాత్రులు అనగా షబె బరాత్, షబె కదర్ వంటివి అల్లాహ్ తో మన సంబంధాన్ని సరి చేసుకోవడానికి మనకు ప్రసాదించబడ్డాయి. ఈ రాత్రులను మనము గడపడంలో చాలా శ్రద్ధ వహించాలి. మనకు ఓపిక ఉన్నంత వరకూ ప్రార్ధనలు ఒంటిరిగా చేయాలి. అంతే కానీ ఆ రాత్రులను ఒక రకంగా చెప్పాలంటే మసీదులను సంతలుగా మార్చి మన సమయం వృధా చేసుకోకూడదు. సాధ్యమయినంత వరకు ఒంటరిగా అల్లాహ్‌తో ముఖాముఖిగా మాట్లాడుకోవాలి. ఇది ఒంటరిగానే సాధ్య పడుతుంది. దీనికి విరుద్ధంగా, 'ఒంటరిగా ప్రార్ధనలు చేయడానికి కూర్చుంటే నిద్ర వచ్చేస్తుంది. అందుకే మసీదుకి వెళ్ళి కలిసి ప్రార్ధనలు చేస్తే నిద్రని కంట్రోల్ చేసుకోవచ్చు. అంతే కాక అక్కడి లైటింగు వల్ల నిద్ర రాదు' అని అనుకుంటే కనుక అది శుద్ధ తప్పు. ఎందుకంటే అల్లాహ్ వద్ద ఎన్ని గంటలు గడిపామన్నది ముఖ్యం కాదు. ఎన్ని నిమిషాలు అల్లాహ్‌తో సంభాషించి మనని మనం అల్లాహ్ ముందు నిలిపామన్నది ముఖ్యం. అలాగే ఏమి చేసి అల్లాహ్ యొక్క కరుణా కటాక్షాలకు అర్హులయ్యామన్నది ముఖ్యం.

ఒక్క విషయం మాత్రం గుర్తు పెట్టుకో. మన మనసు మాట ప్రకారం నడవడాన్ని ఇస్లాం అని అనరు! మన కోరికల ప్రకారం నడవడాన్ని ఇస్లాం అనరు. కానీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు చెప్పిన విధంగా నడుచుకోవడాన్ని ఇస్లాం అంటారు. సరియైన ఉద్దేశ్యంతో కొన్ని నిమిషాలు అల్లాహ్ ముందు గడిపితే ఉపయోగం కానీ అదే ప్రవక్త గారి విధానాలకు విరుద్ధంగా ఎన్ని గంటలు ప్రార్ధనలు చేసినా నిరుపయోగమే.

పవిత్రమవ్వు – రమజాను కోసం

ఇది కాదనలేని వాస్తవం. అల్లాహ్ తఆలా షబె బరాత్‌ను రమజాను నెల కంటే రెండు వారాల ముందుగా నిర్ణయించాడు. షబె బరాత్, రమజాను నెల యొక్క ఆహ్వానము. షబె బరాత్‌ను, రమజాను యొక్క రిహార్సల్‌గా చెప్పవచ్చు. మనందరినీ రమజాను నెలకొరకు తయారు చేయడం జరుగుతోంది. ఒక గొప్ప, పవిత్రమైన నెల రాబోతోందని, ఆ నెలలో (రమాజాను మాసంలో) మనపై కరుణా కటాక్షాలు కురవబోతున్నాయని మనందరికి చెప్పడానికి అనట్టుగా షబె బరాత్ వస్తుంది.

ఉదాహరణకి ఒకరు పెద్ద దర్బారుకు వెళుతున్నారనుకోండి, ఎలా వెళ్తారు? శుభ్రంగా స్నానం చేసి, ముస్తాబుగా తయ్యారయ్యి, మంచి దుస్తులు వేసుకుని, తమని తాము పవిత్రంగా మార్చుకొని వెళ్తారు. అల్లాహ్ యొక్క దర్బారు రమజాను మాసం రూపంలో మన ముందుకు రాబోతోందంటే, ఆ దర్బారులోనికి మనము ఎలా వెళ్ళాలి! అందుకే ఆ తయారీ కోసమనే మనకు ఈ రాత్రిని ప్రసాదించడం జరిగింది. మరియు చెప్పకనే ఇలా చెప్పడం జరిగింది, 'ఓ నా దాసులారా! రండి. మేము ఈ రాత్రికి మిమ్మల్ని శుభ్రం చేసి పవిత్రులను చేస్తాను. మీరు కూడా క్షమాపణలు కోరి తమ తమ తప్పులను క్షమింప చేసుకోండి. ఇలా మన ఇద్దరి మధ్య బంధం మరింతగా పెనువేసుకోవాలి. మీ తప్పులు కడిగిపోతే, మీరు రమజాను యొక్క శుభాలను సరియైన రీతిలో ఆస్వాదించవచ్చు. ఈ ఉద్దేశ్యంతోనే అల్లాహ్ తఆలా మనకు ఈ షబె బరాత్‌ను ఇచ్చారు. ఈ రాత్రి యొక్క అసలు ఉద్దేశ్యాన్ని గమనించాలి. మరియు రానున్న ఘడియలను పైన చెప్పిన విధంగా గడిపి రమజాను శుభాలను మరియు దైవ కటాక్షాలను పొందాడికి అర్హులు మరాడానికి ప్రయత్నించాలి. అల్లాహ్ మనను సదుద్దేశ్యానికి అణుగుణంగా మన పగలును మరియు రాత్రులను గడిపే ధైర్యాన్ని ప్రసాదించుగాక. ఆమీన్. సుమ్మ ఆమీన్

ఒక పుణ్య కార్యం

రమజాను నెలలో చేయవలసిన నాలుగు పనులు

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా సెలవిచ్చారు, రమజాను నెలలో నాలుగు కార్యాలు విపరీతంగా అమలు చేయి. (ఎందుకంటే) రెండిటి వల్ల అల్లాహ్ రాజీ అవుతాడు మరియు (మిగిలిన) రెండు కార్యాల నుండి నువ్వు తప్పించుకోలేవు.

అల్లాహ్‌ను రాజీ చేసే రెండు కార్యాలు. ఒకటి లా ఇలాహ ఇల్లల్లాహు **అని నామస్మరణ చేయడం మరియు రెండవది** ఇస్తిగ్‌ఫార్ చేయడం (క్షమాపణలు వేడుకోవడం). **మరియు రెండవవి వేటినుండైతే నీవు తప్పించుకోలేవో అవి ఏమిటనగా** స్వర్గాన్ని ఇవ్వమని వేడుకోవడం **మరియు** నరకం నుండి రక్షించమని అర్థించడం. **(సహీ ఇబ్నె ఖుజైమా : 1780)**

మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి

జీవిత చరిత్ర

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారి పెళ్ళి సందేశం

హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా ఖురైష్ వంశానికి చెందిన వారు. ఈవిడ చాలా మంచి గుణవంతురాలు మరియు చాలా తెలివి గల వారు కూడా. అల్లాహ్ ఈవిడకు చాలా సంపదను కూడా ఇచ్చారు. ఈవిడ మక్కాలోని వ్యాపారులకు తన డబ్బు మరియు సామాను ఇచ్చి వారితో వ్యాపారాన్ని చేయించేవారు. ఈవిడ పవిత్రత మరియు మంచి గుణాల వల్ల మక్కా వారు ఆవిడను పెళ్ళి చేసుకోవాలని తలిచేవారు.

హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారి బాబాయి వర్ఖా బిన్ నౌఫిల్ (ఈయన క్రీస్తు మతానికి చెందిన పెద్ద ఆచార్యుడు), ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి గురించి విన్న తరువాత ఆయనే ఆఖరి ప్రవక్త అని జోస్యం చెప్పారు. దీని వల్ల హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారి మదిలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి మీద ఉన్న గౌరవం ఇంకా ఎక్కువ అయ్యింది. ఎట్లాగైనా అంత మహోన్నత వ్యక్తిని తన ఇంటికి తీసుకురావాలని అనుకుని, ఆయనను పెళ్ళి చేసుకుని వారి జీవితంలో సగ భాగమవ్వాలని, వారికి సేవ చేయాలని మరియు అందరికంటే ముందు ఇస్లాం స్వీకరించాలని తలిచారు.

వివాహం

అప్పటికే హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారు ఒకరితో తరువాత మరొకరి వల్ల వితంతువుగా జీవితం గడపసాగారు.

అబూ హాలా ఇబ్నె జురారహ్ తమీమి, అతీక్ ఇబ్నె ఆయిద్ మఖ్‌జూమీ – మొదటి భర్త వల్ల ఇద్దరు కొడుకులు మరియు రెండవ భర్త వల్ల ఒక అమ్మాయి పుట్టారు. వీరిలో ఒకరు హింద్ బిన్ అబీ హాలా ఇస్లాం స్వీకరించారు.

మూడో పెళ్ళి ఇష్టం లేక వితంతువు గానే జీవితం గడపసాగారు. కానీ ప్రవక్త సల్లలాహు అలైహి వసల్లమ్ గారి వ్యక్తిత్వం గురించి విన్న తరువాత తనే సగ భాగం కావాలని ఉ బలాటపడ్డారు.

ఒకానొక వ్యక్తితో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి వద్దకు సందేశం పంపించారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తన బాబాయిలతో మాట్లాడిన తరువాత ఒప్పుకున్నారు.

హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారి అదృష్టం వల్ల ఆమె ఇంట్లో అబూ తాలిబ్ గారు లేక హజ్రత్ హమ్జా గారి ఇద్దరిలో ఒకరు నికాహ్ చదివారు మరియు 500 దిర్హమ్‌లు లేక 90 ఒంటెలను మెహర్‌గా ఇచ్చారు. ఈ వివాహం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికి మొదటి వివాహం మరియు హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారికి మూడవది. హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారు బ్రతికినంత కాలం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు వేరొక వివాహం చేసుకోలేదు. ఆయనకు పుట్టిన పిల్లలందరిలో ఒక్క హజ్రత్ ఇబ్రాహీమ్ తప్ప అందరూ హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారికే జన్మించారు.

హజ్రత& ఖదీజా గారితో హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికి ఇద్దరు కొడుకులు మరియు నలుగురు కూతుళ్ళు పుట్టారు. 1) హజ్రత్ ఖాసిమ్ (తొయ్యిబ్ మరియు తాహిర్ లు కూడా ఈయన పేర్లు గానే చెప్పబడ్డాయి. వీరి వల్లే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని అబుల్ ఖాసిమ్ అని కూడా పిలుస్తారు). 2) హజ్రత్ అబ్దుల్లాహ్ 3) హజ్రత్ జైనబ్ 4) హజ్రత్ రుఖయ్యా 5) హజ్రత్ ఉమ్మె ఖుల్‌సూమ్ 6) హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్‌హుమ్. మరొక కొడుకైన హజ్రత్ ఇబ్రాహీమ్, హజ్రత్ మారియా కిబితియాకు జన్మించారు. (అల్ బదాయా వన్నహాయా: 307/5)

వైవాహిక జీవితం

మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి పెళ్ళైన తరువాత వైవాహిక జీవితంతో పాటుగా సమాజ సేవ కోసం సమయం కేటాయించేవారు. అంతే కాకుండా మక్కా ప్రజలు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి మంచి గుణగణాల వలన ఆయనను అన్ని పనులలో కలుపుకునేవారు.

పెళ్ళైన తరువాత హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా తన వద్ద ఉన్నవన్నీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి పాదాక్రాంతం చేసారు. ఇలా, జీవినోపాయం కొరకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికి చింతించాల్సిన అవసరం లేకుండా పోయింది. ఆ సమయంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇతరులకు సాయపడేవారు. అందరికీ చేతనైనంత సేవ చేసేవారు.

ఆ రోజుల్లోనే బాబాయి అబూ తాలిబ్ గారి కష్టాలను తగ్గించడం కొరకు హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు గారిని పోషించే భాద్యతను తీసుకున్నారు. అంతే కాక మరొక కొడుకును హజ్రత్ అబ్బాస్ రజియల్లాహు అన్హా గారి భాద్యతలో పెట్టారు. అసలు చెప్పాలంటే, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికి అన్ని వసతులు అంటే ఉదాహరణకు సేవ చేసే భార్య యొక్క సహవాసము, ఇల్లు, జీవనోపాది నుండి ఒకరకమైన మానసిక హామీ వంటివి సమకూరాయి. దానితో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఎక్కువ సమయం తోటి వారికి సహాయ

పడటంలో వెచ్చించేవారు. ఒక వైపు సమాజ సేవ చేస్తూనే, ఒంటిరిగా ఉన్నప్పుడు అల్లాహ్ వైపు మనసును ధ్యానంలో ఉంచి గడిపేవారు.

హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారి వల్ల కొన్ని మంచి పనులు ఉదాహరణకు నమాజ్, ప్రదక్షిణలు (తవాఫ్), ప్రార్ధనలు (ఇబాదతే), దేవుని స్తుతించటం (జికిర్ వ అజ్కార్) వంటివి అక్కడి వారిలో మిగిలి ఉన్నాయి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిలో ఉన్న ఏకత్వ భావనల వల్ల ఆయన తమంటతామే వీటి వైపు ఆకర్షితులు అయినారు.

మంచి ప్రవర్తన–గొప్ప స్వభావం

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఎటువంటి పనులలో నిమగ్నమయ్యారో, హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారు మొదటి వహీ వచ్చిన సంధర్భంలో చెప్పిన మాటలను వింటే మనకే అర్ధమౌతుంది.

మొదటి వహీ వచ్చినప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు చాలా కంగారు పడిపోయారు. అప్పుడు హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని ఉద్దేశించి ఇలా అన్నారు, 'అల్లాహ్ మీద ప్రమాణం చేసి చెబుతున్నాను. అల్లాహ్ మిమ్ములను ఎటువంటి పరిస్థుతులలోనూ నిర్వినియోగం చేయరు. ఎందుకంటే, మీ బంధువులకు ఉపకారం చేస్తారు. పేదవారి కష్టాలను మరియు అప్పులలో ఉన్న వారి కష్టాలను మోస్తారు. అనాధలకు మరియు విధవులకు సాయం చేస్తారు. అతిధులకు ఆదరంగా ఆతిధ్యం ఇస్తారు. ఇంకా ఎన్నో మంచి పనులు చేస్తారు.

ఏదో ఒక సారి చేసే పనులైతే హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారు ఇంత వివరంగా చెప్పేవారు కాదు. ఇక్కడ ఒక విషయం ఆలోచించాల్సిన విషయం ఎంతైనా ఉంది. అది ఏమిటంటే ఇంట్లో ఉండే హజ్రత్ ఖదీజా రజియాల్లాహు అన్హా గారికి ఇన్ని విషయాలు తెలిసిన యెడల బయట వారి గుంచి ఇంక చెప్పాల్సిన అవసరం లేదు.

మౌలానా అబ్దుల్ మాజిద్ దరియాబాదీ రెహ్మతుల్లాహి అలైహి గారు ఇస్లాం స్వీకరించక ముందు 'Pschycology of Leader ship' అనే పుస్తకం రాసారు. దానిలో మన ఆఖరి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని ఒక గొప్ప నాయకుడు గానే గుర్తించారు. ఈ పుస్తకానికి గుర్తింపు రాయడానికి అలీ జోహర్ గారి వద్దకు పంపించారు. ఆయన ఈ పుస్తకంలో ఉన్నటివంటి కొన్ని మంచి విషయాలను ఒప్పుకుంటూనే, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి విషయంలో అతను రాసిన దానిని తప్పు పట్టారు.

(ముహమ్మద్ అలీ డైరీ: పే 35)

అకాయిదె ఇస్లాం

ఖుర్ఆన్ మరియు హదీసు వెలుగులో

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

(వకుతుబహా) మరియు గ్రంథాలపై

దైవ గ్రంథాల పై మా విశ్వాసమేమనగా,

1. ఖుర్ఆన్ కరీమ్, అల్లాహ్ తఆలా యొక్క వాక్కులు మరియు వారు పంపిన గ్రంథం.
2. వాస్తవంగా (ఖుర్ఆన్) అల్లాహ్ యొక్క ÷÷÷÷ నుండి వెలువడినదే.
3. ఇది (ఖుర్ఆన్) ఎలా వెలువడింది అనే విషయాన్ని మనము తెలుసుకోలేము మరియు కనీసం ఆలోచించలేము కూడా.
4. అల్లాహ్ తఆలా దీనిని (ఖుర్ఆన్‌ను) తమ దైవదూత అయిన జిబ్రాయీల్ అలైహిస్సలామ్ ద్వారా తన ప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ పై అవతరింపచేసారు.
5. ఖుర్ఆన్ కరీమ్ సృష్టి కాదు, ఎందుకంటే అది అల్లాహ్ యొక్క గుణము.
6. దీనిలో (ఖుర్ఆన్‌లోని) కొంత భాగాన్ని ముతషాబిహాత్ అని అంటారు. వాటి అర్థం మరియు పరమార్థాన్ని అల్లాహ్‌నకే వదిలివేస్తాము.
7. దాని పరిరక్షణ బాధ్యతను అల్లాహ్ తానే తీసుకుని ఉన్నాడు. మరియు ఎలా అవతరించిందో మన వరకు ఎటువంటి మార్పులు చేర్పులూ లేకుండా వచ్చింది.
8. దానిలో చెప్పబడినవి, మరియు ఇవ్వబడిన ఆదేశాలన్నీ వాస్తవాలే.
9. ఈ ఖుర్ఆన్ అనతరించిన తరువాత, దీని కంటే ముందు పంపబడిన దైవ గ్రంథాలలో చెప్పబడిన ఆదేశాలన్నీ మన్‌సూఖ్ అయిపోయినాయి.
10. కయామత్ వరకు ఖుర్ఆన్ ఒక్కటే దైవ గ్రంథం. ఇది అవతరించిన తరువాత మరే ఇతర దైవగ్రంథం అవతరిస్తుందన్న విషయం అవాస్తవం మరియు కొట్టి పరేయల్సిన విషయం.
11. అల్లాహ్ తఆలా మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి కంటే ముందు కొంత మంది ప్రవక్తలకు దైవ గ్రంథాలను ఇచ్చి ఉన్నాడు.
12. ఆ గ్రంథాలు కూడా దైవాని, ప్రస్తుతానికి అవి అసలు రూపంలో లేవు. అంటే ఎలాగైతే ఇవ్వబడ్డాయో అలా లేవు.
13. వీటిలో ఎన్నో మార్పులు చేర్పులు చేసేసారు.
14. వీటిలో కెల్లా మష్‌హూర్ తౌరాత్ (ప్రవక్త మూసా అలైహిస్సలామ్ పై), ఇంజీల్ (ప్రవక్త ఈసా

అలైహిస్సలామ్ పై) మరియు జబూర్ (ప్రవక్త దావూద్ అలైహిస్సలామ్ పై).

15. వీటిలో ఇవ్వబడిన ఆదేశాలు ఆయా కాలాలలో తప్పక అమలు చేయవలసినవే.

16. మనము వీటినట్టనీ విశ్వసిస్తాము.

(వహుసులిహీ) మరియు ప్రవక్తలపై

అంబియా ఎ ఇక్రామ్ అలైహిస్సలామ్ గురించి విశ్వాసాలు ఏమనగా,

1. మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ కంటే ముందు ఆదమ్ అలైహిస్సలామ్ నుండి హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ వరకు ఎంతో మంది ప్రవక్తలు మరియు నబీ లు వచ్చి ఉన్నారు. వీరిలో కొందరికి ఇస్లాం ధర్మం ఇవ్వబడింది మరియు కొందరికి ప్రత్యేక ధర్మం ఇవ్వబడలేదు.

2. ఎంతమంది వచ్చారనిది ఒక్క అల్లాహ్ తఆలా కె తలుసు. (కొన్ని హదీసుల నివేదికల ప్రకారం) ఇది మిత్తంగా ఒక లక్షా ఇరవై ఐదు వేల మంచి వచ్చారు అని చెప్పబడి ఉంది.

3. వారందరూ వచ్చింది వాస్తవమే మరియు నిజమే, కానీ వీరిలో కొదరి పై కొందరు ఉన్నత స్థానం కలవారు.

4. ఖుర్ఆన్ మరియు హదీస్ లలో ఎవరి గురించైతే చెప్పబడిందో వారి పేరు పేరున మరియు మిగితా వారిపైన కూడా విశ్వాసముంచితాముంచుతాము. ఎవరినీ తప్పుబట్టము.

5. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్, మొత్తం ప్రవక్తలందరిలోకెల్లా అల్లాహ్ తఆలా యొక్క మహోన్నతమైన మరియు ఆఖరి ప్రవక్త.

6. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ప్రవక్తలు మరియు రసూల్‌లందరి నాయకుడు.

7. అల్లాహ్ తఆలా యొక్క ప్రియమైన ప్రవక్త.

8. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు కమాయత్ వరకు వచ్చే మానవులు మరియు జిన్నాత్‌లందరి వైపునకు ప్రవక్త చేసి పంపబడ్డారు.

9. అల్లాహ్ తఆలా తరువాత వారి సృష్టి మొత్తంలో అత్యంత ఉన్నతమైన స్థానం కలవారు.

10. అల్లాహ్ తఆలా వీరిని మెలుకవగా ఉండగానే శరీరం మరియు ఆత్మలతో పాటుగా ఒకే రాత్రిలో మక్కా ముకర్రమా నుండి బైతుల్ ముకద్దస్ వరకు, అక్కడ నుండి ఏడు ఆకాశాల పైకి మరియు అల్లాహ్ ఎక్కడి వరకైతే తీసుకువెళ్ళాననుకున్నారో అక్కడి వరకు తీసుకువెళ్ళారు. మరియు స్వర్గం, నరకం మరియు తన సృష్టిలోని వాటిని చూపించారు. దీనినే మేరాజ్ అంటారు.

11. అల్లాహ్ తఆలా ఇంతే కాక మరిన్ని వారి చేత మరియు వారి ద్వారా చేయించారు. వీటినే మోజెజా అంటారు. ప్రవక్త గారి అతి పెద్ద మోజెజా అల్–ఖుర్ఆన్.

12. కయామత్ రోజున వీరికి తమ ఉమ్మత్ యొక్క దాహాన్ని తీర్చడం కొరకు కౌసర్ అనే కొలను ఇచ్చారు.

(Contd. on Pg.No: 11)

అకాయిదె ఇస్లాం

కితాబ్ వ సున్నత్ కీ రోషినీ మెఁ

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

వకుతుబహీ

ఆస్మానీ కితాబోఁ కె బారే మెఁ హమారా అకీదా హై కె,

1. ఖుర్‌ఆన్ కరీమ్ అల్లాహ్ తఆలా కా కలామ్ అవుర్ ఉస్ కీ కితాబ్ హై.
2. హకీకతన్ అల్లాహ్ తఆలా కీ జాత్ హీ సె జాహిర్ హువా హై.
3. ఇస్ కె జాహిర్ హొనే కీ కైఫియత్ నా హమ్ జాన్ సక్తే హైఁ ఆవుర్ న ఇస్ కా కోయీ తసవ్వుర్ కర్ సక్తే హైఁ.
4. అల్లాహ్ తఆలా నె ఇస్ కొ అప్నె ఫరిష్తె జిబ్రాయీల్ అలైహిస్సలామ్ కె జరియె అప్నె నబీ సల్లల్లాహు అలైహి వసల్లమ్ పర్ నాజిల్ ఫర్మాయా హై.
5. ఖుర్‌ఆన్ కరీమ్ మఖ్‌లూక్ నహీఁ హై, క్యూఁ కె వొ అల్లాహ్ తఆలా కీ సిఫత్ హై.
6. ఇస్ కా కుఛ్ హిస్సా ముతషాబిహాత్ కెహెలాతా
హై. ఉస్ కె మానీ కొ హమ్ అల్లాహ్ తఆలా కె హవాలే కర్తే హైఁ.
7. ఉస్ కీ హిఫాజత్ కీ జిమ్మెదారీ అల్లాహ్ తఆలా నె ఖుద్ లీ హై, బగైర్ కిసీ కిసమ్ కీ తెహ్‌రీఫ్ కె జిస్ తరహ్ నాజిల్ హువా థా ఇసీ తరహ్ హమ్ తక్ పహూఁచా హై.
8. ఉస్ కె తమామ్ ఎహెకామ్ బర్ హక్ హైఁ.
9. ఇస్ కె జరియె అల్లాహ్ తఆలా కీ పిఛిలీ కితాబోఁ కె ఎహ్‌కామ్ మన్‌సూఖ్ హెొ చుకేఁ హైఁ.
10. కయామత్ తక్ సిర్ఫ్ ఖుర్‌ఆన్ కరీమ్ హీ అల్లాహ్ తఆలా కీ వాహిద్ కితాబ్ హై, ఇస్ కె నుజూల్ కె బాద్ అబ్ కిసీ భీ కితాబ్ యా కలామె ఇలాహీ కె నుజూల్ కా దావా ఝూటా అవుర్ బాతిల్ హై.
11. అల్లాహ్ తఆలా నె హమారె నబీ సల్లల్లాహు అలైహి వసల్లమ్ సె పెహెలె బాజ్ పైగంబరోఁ కొ కితాబేఁ దీ హైఁ.
12. వొ కితాబేఁ బిల్ కుల్ బర్ హక్ హైఁ, లేకిన్ ఆజ్ అప్నీ అసల్ షకల్ మెఁ మౌజూద్ నహీఁ హైఁ.
13. ఇన్ మెఁ లోగోఁ నె అప్నీ తరఫ్ సె తెహ్‌రీఫ్
అవుర్ తబ్‌దీల్ కర్దీ హై.
14. ఇన్ మెఁ సె మష్‌హూర్ తౌరాత్, జబూర్ అవుర్ ఇంజీల్ హైఁ.
15. ఇన్ కె ఎహ్‌కామ్ అప్నె అప్నె జమానే మెఁ వాజిబుల్ అమల్ థె.

16. హమ్ ఇన్ సబ్ పర్ మజ్మూయీ తౌర్ సె ఈమాన్ లాతే హైఁ.

వసుసలీహీ

అంబియా ఎ ఇక్‌రామ్ అలైహిస్సలామ్ కె బారే మెఁ హమారా అకీదా హై కె,

1. హమారే నబీ సల్లల్లాహు అలైహి వసల్లమ్ సె కబ్‌ల్ ఆదమ్ అలైహిస్సలామ్ సె లేకర్ హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ తక్ బహుత్ సె పైగంబర్ తష్రీఫ్ లాయె. ఇన్ మెఁ బాజ్ నబీ హైఁ, బాజ్ రసూల్ హైఁ యానీ బాజ్ కొ నయీ షరియత్ దీ గయీ అవుర్ బాజ్ కొ నహీఁ దీ గయీ.

2. ఉన్ కీ సహీ తేదాద్ అల్లాహ్ తఆలా కె ఇల్మ్ మెఁ హై. (బాజ్ రివాయాత్ సె) తక్‌రీబన్ సవా లాఖ్ అంబియా కె ఆనే కా పతా చెల్తా హై.

